క్లుప్తంగా

కబడ్డీ జిల్లా జట్టుకు విద్యార్థిని ఎంపిక



పావనిని అభినందిస్తున్న ఎంఈఓ బాలునాయక్, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ అర్బన్ : మండలం యాగ్దార్‌పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని నక్క పావని కబడ్డీ జిల్లా జట్టుకు ఎంపికైందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకటరత్నం తెలిపారు. ఈ నెల 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ లావూరి బాలు నాయక్ విద్యార్థినిని అభినందించారు. ఎంఈవో మాట్లాడుతూ చదువుతో పాటు ఆటల్లోనూ రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



శ్రీనివాస్‌నాయక్, అధ్యక్షుడు

వేములపల్లి : తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు భూక్యా లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా డి. శ్రీనివాస్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా డి.హేమానాయక్, కోశాధికారిగా డి. శ్రీనివా స్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం గిరిజ న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తిరుపతినాయక్, కృష్ణకాంత్‌నాయక్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సల్మాన్



మిర్యాలగూడ టౌన్ : యూత్ కాంగ్రెస్ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మూడోసారి పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన సల్మాన్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తనపై ఉన్న నమ్మకంతో మూడోసారి కూడా ప్రధాన కార్యదర్శిగా ఎ న్నికయ్యేందుకు సహకరించిన నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఏంఎ సలీమ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.


దామరచర్ల అభివృద్ధికి కృషి చేయాలి

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మండలాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శనివారం యాదాద్రి పవర్ ప్లాంట్‌లో యూనిట్-2ను ప్రారంభించడానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి మండలంలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, మండలాభివృద్ధికి నిధులు విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న లిఫ్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పాపానాయక్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, ఖాజా మోహిద్దిన్, దయానంద్, సుబాని, చంద్రకళ, శ్రీను, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

బీసీ కమిషన్ కార్యదర్శికి వినతి

మిర్యాలగూడ టౌన్ : బీసీల రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ శుక్రవారం ఢిల్లీలో జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆధ్వర్యంలో బీసీ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్న పట్టించుకోకుండా కేంద్రం రాత్రికిరాత్రే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి పదిశాతం ఇస్తున్నారని, దీంతో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని వినతిలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీనివాస్, నర్సింహ ఉన్నారు.

అనారోగ్యంతో ఏపీఓ మృతి



వెంకటేశ్వర్లు

పెద్దవూర : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పెద్దవూర ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న యాటా వెంకటేశ్వర్లు అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఆయన గత కొన్ని రోజులుగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. పరిస్థితి విషమించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఏపీఓ మృతిపై మండల అధికారుల, సిబ్బంది సంతాపం ప్రకటించారు.

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌కు నివాళి

మిర్యాలగూడ టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నా టరు. శుక్రవారం అంబేడ్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేడ్కర్ యువజన సఘం అధ్యక్షులు, కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాగర్ రోడ్డులో గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం, ఎస్సీ వెల్ఫేర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వరయలో రాజీవ్ చౌక్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. మాదిగ దండోరా ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు.

మిర్యాలగూడ అర్బన్ : అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పరుశురాములు శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

చింతపల్లి : బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకల్లో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదే శానికి రాజ్యాంగం రచించి, దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేడ్కర్ కృషి చేశారన్నారు.

హాలియా : స్వేచ్ఛ, సమత, సోదరభావం ప్రాతిపదికగా నూతన సమాజానికి రాజ్యాంగ ఫలాలను అందించిన మహనేత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని కాంగ్రెస్ పార్టీ అనుముల మండలాధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి అన్నారు. అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో అంబేడ్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆ సమితి జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ తదితర నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య, మాదిగ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

అంబేడ్కర్‌కు నివాళి

పెద్దవూర: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, కులసంఘాలు, దళితసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జాతీయ నాయకుల విగ్రహాల కూడలిలోనూ, మండలంలోని బట్టుగూడెం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటుగా, పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతి వేడుకను అధికారులు, పలు పార్టీల ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారలు, ప్రజా ప్రతినిధులు, పలు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ వర్ధంతిని కొండమల్లేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద అంబేడ్కర్ విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు కుంభం శ్రీనివాస్‌గౌడ్, రవినాయక్ మరికొందరు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మిర్యాలగూడ టౌన్ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు



చింతపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ టౌన్ : ర్యాలీ నిర్వహిస్తున్న అంబేడ్కర్ యువజన సంఘం నేతలు



హాలియా : బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..



కొండమల్లేపల్లి : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ సర్పంచులు



త్రిపురారం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



అడవిదేవులపల్లి : కేవీపీఎస్ ఆధ్వర్యంలో..



హాలియా : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో..



హాలియా : అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



మిర్యాలగూడ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



హాలియాలో..



హాలియా : నాయుడుపాలెంలో..



పెద్దవూర : దళిత సంఘాల ఆధ్వర్యంలో..

317 జీఓ బాధితులకు న్యాయం చేయాలని వినతి

మిర్యాలగూడ అర్బన్ : గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీఓతో నష్టపోయి ఇతర జిల్లాలకు బదిలీ అయి ఇబ్బంది పడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరుతూ బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 317 జీఓ కమిటీ చైర్మన్, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, భారీ నీటిపారుదల, పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్ నాయక్ మాట్లాడుతూ.. మూడేళ్ల నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన ఉద్యోగులు మానసికంగా అవస్థలు పడుతూ కొందరు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 317 జీఓతో ఇతర జిల్లాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం నాయకులు మక్తానాయక్, భాష్యా నాయక్, పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు నిందితుల రిమాండ్

చందంపేట : భూ తగాదాల నేపథ్యంలో చందంపేట మండలంలోని యల్మలమంద గ్రామపంచాయతీ పరిధిలోని చాపలగేటు వద్ద నవంబర్ 27న కేతావత్ సామ్య హత్యకు గురైంది. ఆ ఈ హత్య కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చందంపేట ఎస్ఐ సతీష్ తెలిపారు. కాగా ఇప్పటికే 8మంది నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

మిర్యాలగూడ అర్బన్ : వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. 2020 సెప్టెంబర్ 09న ప్రభుత్వం వీఆర్‌ఏ లకు పేస్కెల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని 80రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె చేస్తే దిగి వచ్చిన ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీఆర్‌ఏలను వివిధ శాఖలలో సర్దుబాటు చేశారని ఆ జీఓ ప్రకారం మిగిలిన 3,797 మందికి వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా 16నెలలుగా కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాగరాజు, వెంకన్న, జగపతిబాబు, జానీ, విజయలక్ష్మి, యాకూబ్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

చందంపేట : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల అరెస్టు అప్రజాస్వామికమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జర్పుల లోక్యనాయక్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుల అరెస్టును ఖండిస్తూ చందంపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు జోక్యం చేసుకొని వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోసుల శివ, బాలవర్ధిరాజు, శ్రీశైలం, గోపాల్‌నాయక్, రాంకోటి, పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణకు అగ్రస్థానం

- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



రైస్ మిల్లులో సైలోస్‌ను ప్రారంభిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా సంక్షేమంలో తెలంగాణ అగ్ర స్థానంలో ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామంలోని సూర్యతేజ రైస్ మిల్లులో రూ.4కోట్లతో అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన సైలోస్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం కోట్లాది రూపాయల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి బ్యాంకుల రుణాలతో రైతులకు చెల్లింపులు చేసి అట్టి ధాన్యాన్ని మిల్లులకు ఎలాంటి గ్యారంటీ లేకుండా ఇస్తున్నామన్నారు. కానీ ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ఇచ్చే ధాన్యానికి మిల్లుల ద్వారా గ్యారంటీ తీసుకుంటున్నట్లు తెలిపారు. పౌరసరఫరాల శాఖలో రూ.58వేల కోట్ల అప్పు ఉండగా 11నెలల కాలంలోనే రూ.11వేల కోట్లు అప్పు తగ్గించామన్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా గ్యారంటీ పాలసీని అమలు చేస్తున్నామని, రైస్ మిల్లర్లు అర్థం చేసుకోవాలన్నారు. ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల కంటే అత్యధికంగా తెలంగాణలో 47లక్షల మంది రైతులు 66.07లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేశారని, 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని, దేశంలోనే ధాన్యం పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన ఎంఎస్‌పీ కంటే అదనంగా సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, సన్నాలు పండించిన రైతులకు రూ.35కోట్ల నుంచి రూ.40కోట్ల వరకు చెల్లించామన్నారు. రాబోయే యాసంగిలో కూడా ఏ సన్నరకం ధాన్యం పండించినా రూ.500 బోనస్ ఇస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాతూ.. తెలంగాణ దేశానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకుందని అన్నారు. రైస్ మిల్లర్లకు, రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే రైతుల కష్టాలు తీరాయని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్, ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, కార్యదర్శి రేపాల మధుసూదన్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, బండారు కుశలయ్య, జయిని మురళి, పైడిమర్రి రంగనాథ్, రాయిని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చింతపల్లి : మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన చెట్టిమళ్ల వెంకయ్య వెంకటమ్మ కుమారుడు విక్రమ్ మృతిచెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట ఉజ్జిని రఘురామ్ రావు, మాజీ ఎంపీటీసీ స్వాతి గిరి, నాగమళ్ల యాదగిరి, అదిరాలకృష్ణయ్య, సైదులు, కంబాలపల్లి సైదులు, జంగయ్య, యాదయ్య , షేక్ ముబీన్, శేఖర్, మరయ్య, క్రిష్ణ పరి, సోని, నర్సింహ, యేసు, ఆనంద్, నాగార్జున, ప్రకాశ్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్, కేజీబీవీ తనిఖీ

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర హాస్టల్‌తో పాటు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం మండల వైద్యాధికారులు సయ్యద్ అజహర్ అహ్మద్, డాక్టర్ కె. రామాంజనేయులు తనిఖీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులను వసతులు తదితర అంశాలతో పాటు వంట గదిని, స్టాంగ్‌రూమ్ తదితన అంశాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వార్డెన్లు నాగలక్ష్మి, లక్ష్మణ్‌లతో పాటు పలువురు అధికార సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు గురుకుల విద్యార్థి

త్రిపురారం : అండర్-14 రాష్ట్ర స్థాయి పోటీల్లో నిడమనూరు మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న శ్రీహరి ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్ల ప్రిన్సిపాల్ పాశం వెంకట్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9,10,11,12వ తేదీల్లో మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో శ్రీహరి ఆడనున్నట్లు పేర్కొన్నారు. పీఈటీ కోటేష్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శ్రీహరిని అభినందించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

గుర్రంపోడు : మండలంలోని నడికూడ, బుడ్డరెడ్డి గూడెం, బొల్లారం గ్రామాల్లో లయన్స్‌క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో దాత, ఫర్టిలైజర్ డీలర్ కజ్జం సుధాకర్ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గెలాక్సీ క్లబ్ అధ్యక్షుడు మారెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. ఆయా గ్రామాల్లో 30మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

దైవచింతన కలిగి ఉండాలి

కొండమల్లేపల్లి : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి మండలంలోని కేశ్యతండాలో ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దస్రూనాయక్, టీవీఎన్.రెడ్డి, తులసీరాం, శ్రీను, వెంకటయ్య ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్దపీట



హాలియాలో మహిళా సంఘాల సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పట్టణంలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో శుక్రవారం సాగర్ నియోజకవర్గ స్థాయిలో బ్యాంక్ రుణాల కింద 1105 మహిళా సంఘాలకు రూ. 132.77కోట్లు, స్త్రీ నిధి కింద 977మహిళా సంఘాలకు రూ. 37.93 కోట్ల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పర్యవేక్షించేందుకు అమ్మ అదర్శ కమిటీలను మహిళా సంఘాలకే అప్పగించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఆర్ఎం శ్రీలేఖ, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చంద్రశేఖర్‌రెడ్డి, సత్యం, మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమ నరేందర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఏపీఎంలు కళావతి, లలిత, లక్ష్మీనారాయణ, నరసింహ, యాదయ్య, అశోక్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

త్రిపురారం : సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే నెరవేర్చాలని ఆ సంఘం త్రిపురారం మండల అధ్యక్షుడు రామకృష్ణ కోరారు. శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం మందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 10 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాములు, బాలయ్య, శ్రీను, జానీ పాష, సలీం,అలివేలు, విజయలక్ష్మీ, నాగలీల, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : సమగ్ర శిక్షాఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఎదుట రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాములు దీక్షా శిబిరం వద్దకు వచ్చి తమక న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకుడు పరమేష్, కేజీబీవీ ఎస్ఓ జ్యోత్స్న, సీఆర్‌పీలు వెంకటయ్య, శంకర్, రమ్య, భూలక్ష్మీ, రమేష్, నాగార్జున, అరుణ, శోభ పాల్గొన్నారు.



పెద్దవూర : మాట్లాడుతున్న ఎంఈఓ రాములు